# కార్యాచరణ పరిశోధన - డి.ఈ.ఎల్.ఇడి. ప్రథమ, ద్వితీయ సంవత్సరాలు

డి.ఈ.ఎల్.ఇడి. ప్రథమ సంవత్సరం
వివరించాల్సిన అంశాలు :

## పార్ట్ - ఎ

**I.** 1. పరిశోధన
2. పరిశోధనలోని అంశాలు
3. విద్యావిషయక పరిశోధన
4. విద్యా విషయక పరిశోధనలో సోపానాలు
5. విద్యా విషయక పరిశోధన రకాలు

**II.** 1. కార్యాచరణ పరిశోధన
2. కార్యాచరణ పరిశోధన లక్షణాలు
3. కార్యాచరణ పరిశోధన సోపానాలు

**III.** 1. కార్యాచరణ పరిశోధన - ప్రతిపాదన
(తెలుగు, గణితంలలో ఒక ఊహాసమస్యకు)

**IV.** 1. కార్యచరణ పరిశోధన - నివేదిక

## పార్ట్ బి

**V.** కార్యాచరణ పరిశోధనకు సమస్య ఎంపిక : ఛాత్రోపాధ్యాయులు 1,2 తరగతుల తెలుగు, గణితం బోధనాభ్యాసం మరియు ఇంటర్న్‌షిప్‌కి పాఠశాలలకు వెళ్ళినపుడు తెలుగు లేదా గణితంలలో పిల్లలు ఎదుర్కొన్న సమస్యను ఎంపిక చేసుకొని కార్యాచరణ పరిశోధనను చేపట్టాలి.

(లేదా)

3,4,5 తరగతుల తెలుగు, గణితం బోధనాభ్యసం మరియు ఇంటర్న్‌షిప్‌కి పాఠశాలలకు వెళ్ళినపుడు వారు బోధిస్తున్న తెలుగు లేదా గణితంలో పిల్లలు ఎదుర్కొన్న సమస్యను ఎంపిక చేసుకొని కార్యాచరణ పరిశోధన చేపట్టాలి

ఆ సమస్యకు సంబంధించి కార్యాచరణ పరిశోధన సోపానాలలో పేర్కొన్న విధంగా వివరంగా ఒక్కొక్క సోపానాన్ని అనుసరించి దత్తాంశ సేకరణ జరపాలి. కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలి, కార్యాచరణ ప్రణాళికను అమలు పరచాలి. కార్యాచరణ పరిశోధన ఫలితాలు తెలుసుకోవాలి. సమస్య పరిష్కార మార్గాలు సూచించాలి. తదుపరి కార్యాచరణ పరిశోధన నివేదిక తయారు చేయాలి.

## డి.యి.ఎల్.యిడి ప్రథమ సంవత్సర కార్యాచరణ పరిశోధన రికార్డుకు మార్కులు కేటాయింపు

| | | |
|---|---|---|
| 1. పార్ట్ ఎ | (వర్ణన) - | 10 మార్కులు |
| 2. పార్ట్ బి | కార్యాచరణ పరిశోధన నివేదిక రూపొందించినందుకు | 5 మార్కులు |
| | | 25 మార్కులు |

ఈ 25 మార్కులను 10 మార్కులకు కుదించాలి.

## డి.యి.ఎల్.యిడి ద్వితీయ సంవత్సరం :

ఛాత్రోపాధ్యాయులు ద్వితీయ సంవత్సరంలో 1 నుంచి 5 తరగతులలో ఏదైనా తరగతి ఆంగ్ల బోధనలో పిల్లల సమస్యను గుర్తించినపుడు, లేదా 3 నుంచి 5 తరగతులలో పరిసరాల విజ్ఞానం బోధన సందర్భంలో ఏదైనా సమస్యను గుర్తిస్తే లేదా 6,7,8 తరగతులకు ఐచ్ఛికాంశంలో బోధన చేస్తున్న సందర్భంలో సమస్యను గుర్తిస్తే ఆ సంబంధిత విషయంలో కార్యాచరణ పరిశోధన చేపట్టాలి.

## పార్ట్ ఎ

1. కార్యాచరణ పరిశోధనకై సమస్యను గుర్తించి కార్యాచరణ ప్రతిపాదన రూపకల్పన చేసి అధ్యాపక శిక్షకుని (Teacher Educator) / ఉపదేశక ఉపాధ్యాయుని (Mentor Teacher) వద్దనుండి మార్గదర్శకం తీసుకోవాలి.

## పార్ట్ బి

2. కార్యచరణ పరిశోధనను చేపట్టి యింతకు ముందు వలె ప్రతి సోపానానికి అవసరమైన దత్తాంశ సేకరణ చేపట్టి కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన గావించి, ప్రణాళిక అమలు పరిచి, ఫలితాలు విశ్లేషించి కార్యాచరణ పరిశోధన నివేదిక రూపొందించాలి.

## డి.యి.ఎల్.యిడి ద్వితీయ సంవత్సర కార్యాచరణ పరిశోధన రికార్డుకు మార్కులు కేటాయింపు

| | |
|---|---|
| 1. పార్ట్ ఎ : కార్యచరణ పరిశోధన ప్రతిపాదన రూపొందించినందుకు | - 10 మార్కులు |
| 2. పార్ట్ బి : కార్యాచరణ పరిశోధన చేపట్టి నివేదిక రూపొందించినందుకు | - 15 మార్కులు |
| మొత్తం | - 25 మార్కులు |